కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

పెగడపల్లి, అక్టోబర్ 17: బతికపల్లి గ్రామంలో పెగడపల్లి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని గురువారం పలువురు రైతులు సంఘం చైర్మన్ వోరుగంటి రమణారావుకు వినతి పత్రం అందజేశారు. సమస్యను కలెక్టర్, జిల్లా సహకార అధికారికి వివరించి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని సంఘం చైర్మన్ రమణారావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విండో సీఈవో గడ్కమడ్ల గోపాల్‌రెడ్డి, డైరెక్టర్ మద్దెల సుధీర్, నాయకులు మడిగెల తిరుపతి, మూడపల్లి తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు

మేడిపల్లి, అక్టోబర్ 17: పోరుమల్ల, కొండాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆయా గ్రామాల ప్రజలు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నాయకులు మాదం వినోద్‌యాదవ్, పుప్పాల శ్రీధర్, మాజీద్, తిరుపతిరెడ్డి, భూమారెడ్డి, ప్రణయ్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీను, రాజు, జలపతి, ప్రదీప్, సూర్యం, అంజన్న, జగత్, భూమన్న, సాయిలు, నరేశ్ తదితరులున్నారు.

దొంగలను పట్టుకున్న గ్రామస్తులు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 17: జగిత్యాల రూరల్ మండలంలోని చలిగల్ గ్రామానికి చెందిన రైతులు కరెంట్ మోటార్ల దొంగలను పట్టుకుని గురువారం పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. చలిగల్ గ్రామంలో వ్యవసాయ పొలాల వద్ద ఏర్పాటు చేసిన కరెంట్ మోటార్లను ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీంతో రైతులే కాపలా ఉండి ముగ్గురు దొంగలను పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది.

బీట్‌లో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 17: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం మక్కలు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 1700, గరిష్ఠ ధర రూ. 2411 చొప్పున పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. వరి ఎంటీయూ 1010 రకం రూ. 1885-1908, సోయాబీన్ రూ. 3000 చొప్పున ధర పలికినట్లు వివరించారు.

విధుల్లో చేరిన పోక్సో కోర్టు పీపీ

ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్‌కు రిపోర్ట్ చేస్తున్న పీపీ రామకృష్ణారావు

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 17: జగిత్యాల ఫాస్ట్‌ట్రాక్ కోర్టు (పోక్సో) పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాది రామకృష్ణారావును నియమిస్తూ తెలంగాణ హోం శాఖ స్పెషల్ సెక్రటరీ రవిగుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, గురువారం ఆయన ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కరీంనగర్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సమక్షంలో విధుల్లో చేరారు.

ఏవో బాధ్యతల స్వీకరణ

పెగడపల్లి, అక్టోబర్ 17: పెగడపల్లి మండల వ్యవసాయాధికారిగా ఓరుగంటి శ్రీకాంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆరేళ్ల అనంతరం రెగ్యులర్ ఏవో రావడం పట్ల మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'విజయవంతం చేయాలి'

జగిత్యాల, అక్టోబర్ 17: కొత్తగూడెంలో ఈనెల 21 నుంచి నిర్వహించే ఐద్వా రాష్ట్ర మహాసభలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఐద్వా మహిళలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

వైభవంగా కోజాగిరి పౌర్ణమి వేడుకలు

ధర్మపురి: పాలల్లో చంద్రున్ని దర్శించుకుంటున్న భక్తులు

ధర్మపురి, అక్టోబర్ 17: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం కోజాగిరి పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి ఒంటి గంటకు పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలోని శేషప్ప కళావేదిక ఎదుట పాత్రలో పాలను ఉంచి అందులో చంద్రున్ని వీక్షించారు. కార్యక్రమంలో ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, వేదపండితుడు బొజ్జ రమేశ్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 17: జగ్గసాగర్ గ్రామ శివారులోని కొండస్వామి(లక్ష్మీ వేంకటేశ్వర స్వామి) ఆలయంలో స్వామి వారికి అర్చన, అభిషేకం, పుష్పాలంకరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. స్వామి వారిని తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ ఉమేశ్ దర్శించుకొని, పూజలు చేశారు. వేడుకల్లో పుల్ల జగన్, ముదాం నర్సింలు, వెంకటేశ్, గంగనర్సయ్య, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్, రాజేందర్, రాజం, శ్రీనివాస్, భూమయ్య పాల్గొన్నారు.

హార్వెస్టర్ యజమానులతో సమావేశం

కొడిమ్యాల, అక్టోబర్ 17: కొడిమ్యాల మండలం రామకిష్టాపూర్ గ్రామంలో హార్వెస్టర్ యజమానులతో మండల వ్యవసాయాధికారి పర్లపల్లి జ్యోతి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరి కోసే సమయంలో తాలుతప్ప రాకుండా ప్యాన్ అడ్జస్ట్‌మెంట్ సరిగ్గా చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు గ్రిష్మ, రాజేశ్, రైతులు పాల్గొన్నారు.

జగిత్యాల: వాల్మీకి మహర్షి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులు

గొల్లపల్లి: భీమ్‌రాజ్‌పల్లిలో వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

- నివాళులర్పించిన కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది

జగిత్యాల/జగిత్యాల టౌన్/గొల్లపల్లి, అక్టోబర్ 17: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి కలెక్టర్ బీ సత్యప్రసాద్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రామాయణాన్ని రచించిన గొప్ప వ్యక్తి వాల్మీకి మహర్షి అని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, ఆర్డీవో మధుసూదన్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాశ్‌రావు, బొల్లం విజయ్, పీసీ హన్మంత్ రెడ్డి, ఎండీ యాకూబ్, నారాయణ, సత్యనారాయణ, దేవేందర్‌రావు, ఉప్పుగళ్ల మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. గొల్లపల్లి మండలం భీమ్‌రాజ్‌పల్లిలో వాల్మీకి చిత్రపటానికి వాల్మీకి సంఘం నేతలు బొమ్మెన వెంకటేశం, కంది వెంకటేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కుమార్, నాయకులు స్వామి, దొంగయ్య, సత్తయ్య, లింగయ్య పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ సాలియా నాయక్

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 17: గ్రామాల్లో, పట్టణాల్లో విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జగిత్యాల ఎస్ఈ సాలియా నాయక్ అధికారులకు సూచించారు. పట్టణంలో గురువారం ఆయన మెట్‌పల్లి డివిజన్ స్థాయి విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాలియా నాయక్ మాట్లాడుతూ, జగిత్యాలను జీరో ఆక్సిడెంట్ జిల్లాగా నిలబెట్టడానికి సిబ్బంది కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికులు హెల్మెట్, సేఫ్టీబెల్టు ధరించడంతో పాటు ఎర్త్ డిస్చార్జ్ రాడ్ వేసుకొని విధులు నిర్వర్తించాలన్నారు. పని చేయాల్సిన ఫీడర్‌పై లైన్ క్లియర్ తీసుకోవాలని, రెండు ఫీడర్ల క్రాసింగ్‌లు దృష్టిలో పెట్టుకోవాలని, తోటి ఉద్యోగులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. డీఈ తిరుపతి, ఏడీఈలు మనోహర్, శ్రీనివాస్‌రావు, అంజన్‌రావు, రఘుపతి, ఏఈలు, ఏఏవోలు, సబ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

రాయికల్, అక్టోబర్ 17: ఇటిక్యాల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు, యూత్ సభ్యులు ఉన్నారు.

యువకుడి హత్య కేసులో నిందితుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ఉమా మహేశ్వరరావు

- కత్తి, నాలుగు సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఉమా మహేశ్వరరావు

కోరుట్ల, అక్టోబర్ 17: పట్టణంలో ఈనెల 14న అర్ధరాత్రి జరిగిన బోయిని సాగర్ (33) హత్య కేసును కోరుట్ల పోలీసులు చేధించారు. పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో గురువారం హత్య కేసుకు సంబంధించిన వివరాలను మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరావు వెల్లడించారు. పట్టణంలోని ప్రకాశం రోడ్డు కాలనీకి చెందిన బోయిని సాగర్ అలియాస్ మంచోడుతో అదే కాలనీకి చెందిన పంబాల మధు, ఇప్పకాయల నరేశ్‌కు పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈనెల 13న మధు, నరేశ్‌తో సాగర్ మరోసారి గొడవ పడ్డాడు. వీరి మధ్య రాజీ కుదిర్చేందుకు గుద్దేటి వెంకటేశ్ అనే వ్యక్తి ప్రయత్నించగా అందుకు సాగర్ ఒప్పుకోలేదు. ఎలాగైన మధు, రాకేశ్‌ను చంపుతానని సాగర్ బెదిరింపులకు దిగాడు. తిరిగి ఈ నెల 14న రాత్రి ప్రకాశంరోడ్డులోని పంబాల నాగరాజు ఇంటికి తన అనుచరులతో వెళ్లిన సాగర్ గొడవకు దిగి నానా హంగామా చేశాడు. విషయం తెలుసుకున్న వెంకటేశ్, విజయ్, రాకేశ్‌లు నాగరాజు ఇంటికి చేరుకున్నారు. నాగరాజుతో గొడవ పడుతున్న సాగర్‌ను ఇంటి నుంచి బయటకు లాగి కింద పడేశారు. ఇదే అదనుగా భావించిన గుద్దేటి వెంకటేశ్ కింద పడ్డ సాగర్ గొంతుపై కత్తితో దాడి చేసి హతమర్చాడు. హత్య కేసును చాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ముమ్మర గాలింపు చేపట్టారు. గురువారం పట్టణ శివారులోని ఓ సిమెంట్ బ్రిక్స్ ఫ్యాక్టరీలో తలదాచుకున్న నిందితులు గుద్దేటి వెంకటేశ్, గుద్దేటి విజయ్, ఇప్పకాయల రాకేశ్, పంబాల మధు, ఇప్పకాయల నరేశ్‌ను అరెస్ట్ చేశారు. హత్య కేసుతో సంబంధం ఉన్న మరో నిందితుడు పంబాల నాగరాజు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ వివరించారు. వీరి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు నాలుగు సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు విచారణలో ఉందని, ఇతరుల ప్రమేయం ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కేసు చేధనలో చాకచక్యంగా వ్యహరించిన కోరుట్ల సీఐ సురేశ్‌బాబు, ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుళ్లు ఎల్లయ్య, పురుషోత్తం, విజయ్, సత్తయ్యను ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ అభినందించారు.

ట్యాంక్‌ను పరిశీలించిన అటవీ అధికారి

సారంగాపూర్, అక్టోబర్ 17: బీర్‌పూర్ ఘాట్ రోడ్డు పక్కన అటవీ ప్రాంతంలో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంక్‌ను గురువారం కేంద్ర అటవీ శాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ కైలాశ్ భీంరావ్ బిశ్వాస్ సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీర్‌పూర్ గుట్టపై 2019లో మిషన్ భగీరథ ట్యాంక్‌ను నిర్మించారు. ట్యాంక్ అటవీ ప్రాంతంలో ఎంత స్థలంలో నిర్మించారో పరిశీలించారు. కార్యక్రమంలో డీఏఫ్ఓ రవిప్రసాద్, రేంజర్ పద్మారావు, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కేసు

సారంగాపూర్, అక్టోబర్ 17: రేచపల్లి గ్రామానికి చెందిన మాలెపు శ్రీనివాస్ ఇంట్లోకి గిజ్జె స్వామి అలియాస్ శ్యామ్ సుందర్ అక్రమంగా ప్రవేశించి చంపుతానని బెదిరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు స్వామిపై గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు.

విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల: విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల నిర్వాహకులు

జగిత్యాల/కోరుట్ల, అక్టోబర్ 17: జిల్లాస్థాయి కళోత్సవాల్లో పట్టణంలోని శ్రీ చైతన్య, కేజీఆర్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాలల యాజమాన్యాలు తెలిపారు. కాగా, విద్యార్థులను శ్రీచైతన్య పాఠశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ గంగారెడ్డి, ప్రిన్సిపాల్ గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, గైడ్ నర్సయ్య, మ్యూజిక్ టీచర్ ప్రశాంత్, కేజీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ సనత్, వైస్ ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే, కోరుట్ల పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి బేస్‌బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేశ్, పీఈటీలు శంకర్, వనిత అభినందించారు.

బదిలీపై వెళ్లిన ఏఈకి సత్కారం

శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న విద్యుత్ సిబ్బంది

పెగడపల్లి, అక్టోబర్ 17: పెగడపల్లి మండల విద్యుత్ ఏఈగా పని చేసి మెట్‌పల్లికి బదిలీపై వెళ్లిన శ్రీనివాస్‌కు విద్యుత్ సిబ్బంది గురువారం స్థానిక విద్యుత్ ఉపకేంద్రంలో సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది చేరాలు, భిక్షపతి, మునిరాజ్, అభిలాష్, పరశురాం, రవి, శ్రీనివాస్, రహమత్‌అలీ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

జగిత్యాల టౌన్, అక్టోబర్ 17: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఏబీవీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్స్, ఉపకార వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, నగర కార్యదర్శి రాజు, మనోజ్, విశాల్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 17: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీ యింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ మెట్‌పల్లి పట్టణ కార్యదర్శి మంగళంపల్లి మారుతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు బండి అరుణ్, పుతిన్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల ఇన్‌చార్జి కమిషనర్‌గా చిరంజీవి

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఇన్‌చార్జి కమిషనర్

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 17: జగిత్యాల మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా చిరంజీవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

బాధిత కుటుంబాలకు 'గ్రేటర్ అట్లాంట' చేయూత

బాధిత కుటుంబసభ్యులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం అందజేస్తున్న నాయకులు

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 17: వెల్లుల్ల గ్రామంలో బాధిత కుటుంబాలకు అమెరికా గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ (గేట్స్) సొసైటీ సభ్యుడు బత్తిని నవీన్‌కుమార్ చేయూతనందించారు. వెల్లుల్లకు చెందిన పుల్ల రాజు ఇటీవల మృతి చెందగా, ఆయన పిల్లల పేరిట రూ. లక్ష బ్యాంకులో డిపాజిట్ చేశారు. జుంగుల గంగాధర్ ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యుల పేరిట బ్యాంక్‌లో రూ. 50 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఈమేరకు గురువారం సంబంధిత డిపాజిట్ పత్రాలను గ్రేట్స్ తరపున బాధిత కుటుంబ సభ్యులకు నాయకులు గూడూరు తిరుపతి, బత్తిని శంకరగౌడ్, పెద్దగంగారాం, మంతెన గణేశ్ అందజేశారు.

వంతెన మరమ్మతు పనులు ప్రారంభం

జగిత్యాల రూరల్, అక్టోబర్ 17: అనంతారం వంతెన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతినడంతో గురువారం మరమ్మతు పనులను ప్రారంభించారు. జగిత్యాల నుంచి ధర్మపురి వెళ్లే వాహనదారులు గుల్లపేట మీదుగా వెళ్లాలని అధికారులు సూచించారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

జగిత్యాల, అక్టోబర్ 17: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వినియోగించుకునేందుకు ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలని పీఆర్టీయూ (టీఎస్) జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి ఆనంద్‌రావు కోరారు. జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్, పురాణిపేట్ ప్రభుత్వ పాఠశాల, ధరూర్ కాలనీలోని కేజీబీవీ, గాంధీనగర్ హైస్కూల్, పోర్ట్, కాజీపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఆయన ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. అలాగే, కొత్తగా నియామకమైన ఉపాధ్యాయులతో పీఆర్టీయూ సభ్యతం నమోదు చేయించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు విద్యాదేవి, పద్మ, జమున, చందన, రజిత, శ్రీదేవి, షఫీ, ప్రవీణ్, మీర్జా అబ్దుల్లా బేగ్, రాజేశ్, బాసిత్ పాల్గొన్నారు.

వెల్గటూర్, అక్టోబర్ 17: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులతో పీఆర్టీయూ (టీఎస్) ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. పీఆర్టీయూ మండలాధ్యక్షుడు నర్సింగం, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్, విమలాదేవి, రాజేశ్వర్, జయశ్రీ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మేడిపల్లి, అక్టోబర్ 17: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పీజీటీ (తెలుగు) పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగసుధారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గంటల ప్రాతిపదికన బోధించడానికి సంబంధిత సబ్జెక్ట్‌లో ఎంఏ తెలుగు పూర్తి చేసిన వారు స్టడీ సర్టిఫికెట్లతో ఈనెల 23న సాయంత్రంలోగా పాఠశాల పని వేళలో దరఖాస్తు అందజేయాలని పేర్కొన్నారు. ఈ నెల 28న నిర్వహించే డెమో, ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు సెల్ నంబర్ 95734 69137లో సంప్రదించాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వెల్గటూర్, అక్టోబర్ 17: వెల్గటూర్, ఎండపల్లి మండలాలకు చెందిన 106 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 27 లక్షల 46 వేల ఆర్థిక సాయం మంజూరైంది. లబ్ధిదారులకు కాంగ్రెస్ మండల నాయకులు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శైలేందర్‌రెడ్డి, మురళి, తిరుపతి, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

సారంగాపూర్, అక్టోబర్ 17: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారులు సూచించారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి, ధర్మనాయక్ తండాల్లో గురువారం వైద్య సిబ్బంది పర్యటించారు. జ్వర సర్వే చేపట్టారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కుద్దుస్, ఎంఎల్‌హెపీ వర్ష, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదికి సత్కారం

న్యాయవాదిని సన్మానిస్తున్న అలయన్స్ క్లబ్ ప్రతినిధులు

కోరుట్ల, అక్టోబర్ 17: పట్టణ జూనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఇటీవల నియమితులైన న్యాయవాది గోనె రాజేశ్ ఖన్నాను గురువారం అలయన్స్ క్లబ్ ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీహరి, మల్లికార్జున్, ప్రసాద్, రాజేంద్రప్రసాద్, సురేందర్, ధరందీప్, ఎల్లారెడ్డి, రాజశేఖర్, సురేఖ, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

పసుపు పంటను పరిశీలిస్తున్న ఏవో రాజ్‌కుమార్

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17: పసుపు పంటలో సోకే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి రాజ్‌కుమార్ సూచించారు. యామాపూర్ గ్రామంలో గురువారం ఆయన రైతులతో కలిసి పసుపు పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో సాగర్, రైతులు శంకర్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్, అక్టోబర్ 17: ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాన్ కమ్యూనికేబుల్ డీసీజెస్ జిల్లా ప్రోగ్రాం అధికారి అర్చన సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని గురువారం ఆమె సందర్శించారు. దవాఖానకు వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య పరమైన సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి వాహిని, సీహెచ్‌వో రాంమోహన్, హెచ్ ఈవో వేణురావు, సూపర్‌వైజర్ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

కత్తితో పొడుచుకుని వ్యక్తి ఆత్మహత్య

పెగడపల్లి, అక్టోబర్ 17: పెగడపల్లి మండలం బతికపల్లి గ్రామానికి చెందిన పోచంపల్లి మల్లయ్య (56) గురువారం కత్తితో గొంతులో పొడుచుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రవికిరణ్ పేర్కొన్నారు. మల్లయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన మల్లయ్య ఇంట్లో కత్తితో గొంతులో పొడుచుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

కోరుట్ల, అక్టోబర్ 17: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం మెట్‌పల్లి రోడ్డులోని పీవీ నరసింహరావు పశు వైద్య కళాశాలను సందర్శించారు. పశు పోషణ విభాగం ఇన్‌చార్జి డాక్టర్ శిరీష, డాక్టర్ సౌమ్య విద్యార్థులకు లైవ్ స్టాక్ మేనేజ్‌మెంట్, పాడి పశువుల పెంపకం, పశుగ్రాసం సాగు విధానాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సందీప్, అధ్యాపకులు మమత, రాజ్‌కుమార్, లక్ష్మణ్, హుమైరా సుల్తానా, తలాత్ ఫాతిమా, సుశీల, మధు బాబు, గీత, సత్యశోభన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో గిరి ప్రదక్షిణ

వెల్గటూర్, అక్టోబర్ 17: కిషన్‌రావుపేటలోని నాగపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణ చేశారు. భక్తులు స్వామి వారి కీర్తనలు పాడుతూ భజన చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, ఉపాధ్యక్షుడు పాదం సుర